www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 2 జూన్ 2025
5
తూర్పుగోదావరి



## 3న వికాస ఆధ్వర్యాన జాబ్ మేళా

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జూన్ 3న ఉదయం వికాస ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ప్రముఖ ఐటిసి లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్ కంపెనీలలో ఆపరేటర్ జాబ్స్ సంబంధించి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు వికాస పీడీ కె.లచ్చారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఆపరేటర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యోగాలకు ఐటిఐ, ఇంటర్ (ఒకేషనల్) ఉత్తీర్ణులైన 30 ఏళ్ల లోపు పురుషులు, మహిళా అభ్యర్థులు అర్హులు అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 3న బొమ్మూరు హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా గల కలెక్టరేట్ వద్ద ఉదయం 9.30 గంటలకు విద్యార్హతల సర్టిఫికెట్స్ జెరాక్స్ కాపీలతో నేరుగా హాజరవ్వాలని, మరిన్ని వివరాలకు www.vikasajobs.com లేదా ఫోన్ నంబర్ 7660823903లో సంప్రదించాలని తెలిపారు.

# వేతనాల్లేని పారిశుధ్య కార్మికులు

- ఆర్థిక ఇబ్బందుల్లో గ్రీన్ అంబాసిడర్స్
- అప్పలతో కుటుంబ పోషణ
- పట్టించుకోని అధికార యంత్రాంగం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలోని పంచాయతీల పరిధిలో చెత్త సేకరించే గ్రీన్ అంబాసిడర్స్ (పారిశుధ్య కార్మికులు) పరిస్థితి దయనీయంగా మారింది. జిల్లాలోని అత్యధిక పంచాయతీలలో మూడు నెలలకుపైగా గౌరవ వేతనాలు అందడం లేదు. దీంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కార్మికులు సతమతం అవుతున్నారు. కుటుంబ పోషణకు అష్టకష్టాలు పడుతున్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ అమలులో భాగంగా ఐదేళ్ల కిందట పంచాయతీల పరిధిలో 250 కుటుంబాలకు ఒకరు చొప్పున గ్రీన్ అంబాసిడర్లను నియమించారు. ప్రారంభంలో జిల్లాకు సంబంధించి సుమారు 900 మందికి పైగా నియామకం చేశారు. సకాలంలో వేతనాలు అందక పోవడంతో వీరి సంఖ్య తగ్గుతూ వస్తోంది. ప్రస్తుతం సుమారు 760 మంది మాత్రమే పని చేస్తున్నట్లు అంచనా. నెలకు రూ.6 వేల చొప్పున గౌరవ వేతనంగా తొలుత వీరికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి వేతనాలు చెల్లించే వారు. కొన్నాళ్ల పాటు మంజూరైన తర్వాత కార్పొరేషన్ నుంచి చెల్లింపులు నిలిచాయి. ఆ తర్వాత పంచాయతీల పరిధిలోని 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు జనరల్ నిధుల నుంచి వారికి వేతనాలు చెల్లించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. జిల్లాలో 365 పంచాయతీలకు గాను 280 పంచాయతీల వార్షిక ఆదాయం తక్కువగా ఉండడంతో వారిపై దృష్టి సారించడం లేదు. సాధారణ, ఆర్థిక వనరులు మెరుగ్గా ఉన్న పంచాయతీల్లో నిధులను బట్టి మాత్రమే గ్రీన్ అంబాసిడర్లకు చెల్లింపులు చేస్తున్నారు. చెత్త సేకరణే ధ్యేయంగా బాధ్యతతో విధులు నిర్వహిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పంచాయతీ నిధుల మళ్లింపుతో వారికి కష్టాలు తప్పడం లేదు. పంచాయతీల పరిధిలో ఆదాయ వనరులు అంతంత మాత్రంగానే ఉండడంతో సకాలంలో జీతాలు అందడం లేదు. నిత్యం పారిశుధ్య పనుల్లో నిమగ్నమయ్యే తమకు సకాలంలో వేతనాలు చెల్లించకపోతే ఎలా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఇచ్చే అరకొర జీతం సక్రమంగా చెల్లించుకుంటే ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతాలు లేకుండా జీవనం సాగించడం ఎలానో అధికారులే చెప్పాలని వాపోతున్నారు. తడి, పొడి చెత్త సేకరణకు ఉపయోగించే రిక్షాల మరమ్మతులను సైతం చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదయం నుంచి సేకరణ పనిలో ఉండడంతో వేరే పనులకు వెళ్లలేకపోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఉపాధి పనులకు వెళ్లే అవకాశం లేదని వాపోతున్నారు. ప్రస్తుతం అప్పులు చేసి కుటుంబ పోషణ చేసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని హరిత రాయబారులు కోరుతున్నారు.

### 3 నెలలుగా వేతనాలు లేవు

3 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదు. కుటుంబ పోషణ కష్టంగా మారింది. అప్పులు చేసి ఇప్పటి వరకూ ఇంటి ఖర్చులు నిర్వహించగలిగాను. గతంలో ఇటువంటి పరిస్థితి లేదు. ప్రస్తుతం వేతనాలు లేవు. ఎప్పుడు చెల్లిస్తారు అని అడిగితే స్పష్టమైన సమాధానం లభించటంలేదు. మా పంచాయతీకి రెగ్యులర్ పంచాయతీ సెక్రటరీ లేరు. ఉన్నతాధికారులు దృష్టి సారించాలి. తక్షణమే వేతనాలు చెల్లించాలి.

**ఎ.గణేష్, పారిశుధ్య కార్మికుడు,**
**దివాన్ చెరువు పంచాయతీ.**

### వేతనాలు క్రమంతప్పక చెలించాలి

జిల్లాలో అనేక పంచాయతీలలో వేతనాలు సకాలంలో రాకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి నెలా వేతనం చెల్లించేలా ఉన్నతాధికారులు చొరవ చూపించాలి. ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలి. పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరిరక్షణకు ఉపకరణాలైన గ్లౌజులు, సబ్బులు, కొబ్బరినూనె తదితర సామాగ్రిని అందజేయాలి.

**బి.పూర్ణిమ రాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి**

### రక్షణ ఉపకరణాలు ఇవ్వడం లేదు

పారిశుధ్య విభాగంలో పని చేస్తున్న మాకు ఎటువంటి రక్షణ ఉపకరణాలూ ఇవ్వడం లేదు. గతంలో చేతులకు గ్లౌజులు, సబ్బులు, నూనెలు తదితర సామాగ్రి ఇచ్చేవారు. ప్రస్తుతం వేతనాలు చెల్లించడమే కష్టతరంగా మారింది. మాకు ఈ వృత్తే ఆధారం. ఉన్నతాధికారులు దృష్టి సారించాలి. పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించడంతో పాటు రక్షణ ఉపకరణాలనూ అందించాలి.

**- జి.లాజర్, పారిశుధ్య కార్మికుడు,**
**దివాన్ చెరువు పంచాయతీ.**

## జూన్ 2న యథావిధిగా పిజిఆర్ఎస్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

ప్రజా సమస్యలు పరిష్కార కోసం జిల్లా, డివిజన్ మండల స్థాయిలో నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ సోమవారం యథావిధిగా నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ఇవ్వడం కోసం 1100 - మీకోసం కాల్ సెంటర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అదే సమయంలో నమోదైన అర్జీ యొక్క పరిష్కార స్థితిగతులు తెలుసుకో వచ్చునని ఆమె తెలిపారు. అర్జీలు పరిష్కారం కోసం అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించినట్టు తెలిపారు. నేరుగా అర్జీలు ఇవ్వలేని వారు మీ కోసం వెబ్ సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో డివిజన్, మున్సిపల్, మండల కేంద్రంలో జూన్ 2 ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకూ ప్రజల నుంచి పిజిఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేకాధికారులు, జిల్లా, డివిజన్ మండల, మున్సిపల్ క్షేత్ర స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరవ్వాలని స్పష్టం చేశారు. ప్రజలు వ్యయ ప్రయసలు పడి ప్రభుత్వ కార్యాలయాలకు వొచ్చి ఫిర్యాదు చెయ్యకుండా 1100 టోల్ ఫ్రీ నెంబర్‌కు నేరుగా తమ సమస్యలను తెలియ చేయడం ద్వారా, గతంలో అందచేసిన అర్జిల స్థాయి కూడా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. సత్వర పౌర సేవలను పొందేందుకు 9552300009 ఈ గవర్నెన్స్‌ను తమ సెల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలని జిల్లా ప్రజలకి కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## జిల్లాలో 871 దుకాణాలలో రేషన్ పంపిణీ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి తూర్పు గోదావరి జిల్లాలోని 871 చౌక ధరల దుకాణాలలో నిత్యవసర సరుకులు పంపిణీకి ఏర్పాట్లు చేసినట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 871 చౌక ధరల దుకాణాలకు గాను మొదటి రోజు 825 చౌక ధరల దుకాణాలలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం ప్రారంభించినట్టు తెలిపారు. జిల్లాలోని 19 మండలాల పరిధిలో 871 చౌక ధరల దుకాణాల ద్వారా 5,64,994 కార్డు దారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసే ప్రక్రియ ప్రారంభించామన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో తొలిరోజు 29,637 కార్డు దారులకు బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్టు తెలిపారు. ప్రతినెలా చౌక ధరల దుకాణాల ద్వారా ఒకటవ తేదీ నుంచి 15 వ తేదీ వరకు నిత్యావసర చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ చేస్తారని తెలిపారు. నాణ్యమైన నిత్యవసర సరుకులను జవాబుదారీ తనంతో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సకాలంలో పంపిణీ చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్టు తెలిపారు. 65 ఏళ్లు నిండిన వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేస్తారని తెలిపారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ పంపిణీ కార్యక్రమాలను పరిశీలిస్తున్నట్టు తెలిపారు.

## 4న వైసిపి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం

ప్రజాశక్తి-రాజానగరం

రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జూన్ 4న నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి అమలాపురం నియోజకవర్గ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి కోరారు. ఆదివారం రాజానగరం మండలం పల్లకడియంలో పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా జక్కంపూడి విజయ లక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలను మోసం చేసి, వారి ఆశలపై నీళ్ల చల్లారన్నారు. ఆ బాధలను ప్రజల తరపున వెల్లడించేందుకు, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు జూన్ 4న రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్దఎత్తున ర్యాలీలుగా వెళ్లి అధికారులకు వినతిపత్రాలు ఇస్తమన్నారు.

## జయరాజు సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-కడియం

పాఠశాలను సర్వతోముఖాభివద్ధిగా అభివృద్ధిచేసి హెచ్ఎంగా ఉద్యోగ విరమణ చేసిన జయరాజు సేవలు ఆదర్శనీయమని గ్రామపెద్దలు, ఉపాధ్యాయ సంఘ నాయకులు అభినందించారు. మండలంలోని వేమగిరి తోట ప్రైమరీ స్కూల్ హెచ్ఎం కంచపు జయరాజు ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం రాత్రి సన్మాన సభ ఏర్పాటు చేశారు. రిటైర్డ్ ఎంఇఒ వి.లజపతిరాయ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వ నిధులతో పాటు స్వంత నిధులను వెచ్చించడం అభినందనీయమన్నారు. అంకిత భావంతో ఉపాధ్యాయ ఉద్యమానికి, ఉద్యోగానికి న్యాయం చేసిన పాలనాదక్షుడు జయరాజు అన్నారు. అనంతరం జయరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ముత్యం అన్నవరం, రిమ్మలపూడి సత్యనారాయణ, ఉండవల్లి సత్యనారాయణ, డి.సురేష్ బాబు, వీర్రాజు, యాతం నాగమణి, సరిదే సతీష్ బాబు, సిఆర్‌పి వెంకటేష్, యనమదల చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

### జవహర్ బాధ్యతల స్వీకరణకు తరలి రావాలి

ప్రజాశక్తి -కొవ్వూరు

మాట్లాడుతున్న వీర్రాఘవులు

ఎస్‌సి కమిషన్ చైర్మన్‌గా మాజీ మంత్రి కెఎస్.జవహర్ సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నట్టు టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బూరుగుపల్లి వీర్రాఘవులు తెలిపారు. ఆదివారం కొవ్వూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. సోమవారం ఉదయం 7 గంటలకు కొవ్వూరు పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయం నుంచి ఈ ర్యాలీ ప్రారంభం అవుతుందన్నారు. కావున జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు కొవ్వూరు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కొవ్వూరు నుంచి విజయవాడ వరకు ఈ ర్యాలీ కొనసాగుతుందన్నారు.

### కోట సత్తమ్మకి విశేష పూజలు

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

తిమ్మరాజుపాలెం గ్రామంలో కోట సత్తమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారిని యాత్రికులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి ప్రత్యేక దర్శనం ద్వారా రూ.53,820, అన్నదానం విరాళం ద్వారా రూ.3253, ప్రసాదదా ద్వారా రూ.51580, పూజా టికెట్ల ద్వారా ఇతర టికెట్ల ద్వారా రూ.80324, మొత్తం రూ1,88,977 ఆదాయం లభించినట్లు ఇఒ తెలిపారు.

# రేషన్ సరుకుల పంపిణీ ప్రారంభం

**రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ విధానాన్ని ఆదివారం పలుచోట్ల ప్రారంభించారు.**

ప్రజాశక్తి - యంత్రాంగం

**ఉండ్రాజవరం** రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, సినిమా ఆటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మండలంలోని సత్యవాడ గ్రామంలో రేషన్ పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65 ఏళ్ల దాటిన వృద్ధులు, వికలాంగులకు డోర్ డెలివరీ ద్వారా రేషన్ సరుకుల పంపిణీ చేస్తారన్నారు. ఎపిలోని పేద కుటుంబాలకు చౌకధరల దుకాణాల ద్వారా ప్రజలకు నిత్యావసరాలు నిరాటంకంగా అదించాలనే లక్ష్యంతో కార్యక్రమం చేపట్టామన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో రేషన్ డోర్ డెలివరీ పేరుతో నిర్దేశిత పాయింట్లలో మాత్రమే రేషన్ వాహనాల ద్వారా పంపిణీ జరిగేదని, తద్వారా ప్రజానీకం ఇబ్బంది పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఎటువంటి కష్టం కలగకుండా సంక్షేమ పథకాలు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, ఆర్‌డిఒ డాక్టర్ రాణి సుస్మిత పాల్గొన్నారు.

**చాగల్లు** గ్రామంలో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే సదుద్దేశంతో ఎండీయూ వాహనాలను కూటమి ప్రభుత్వం రద్దు చేసిందని, ప్రతి నెలా ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకూ రేషన్ సరుకులను పాత పద్దతిలోనే డీలర్లు లబ్ధిదారులకు రేషన్ దుకాణాల వద్ద సరుకులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఎం.మెరికమ్మ, ఎఎంసి చైర్మన్ నాదల శ్రీరామ్ చౌదరి, నాయకులు హరిబాబు, కేతా సాహెబ్, గ్రామ సర్పంచి ఉన్నమట్ల మనశ్శాంతి, జనసేన మండల అధ్యక్షుడు ఉప్పులూరి చిరంజీవి, జొన్నకూటి వెంకయ్యమ్మ, దుర్గ పాల్గొన్నారు.

**నిడదవోలు రూరల్** సమిశ్రగూడెంలో గోగిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రేషన్ షాపులను ప్రారంభించారు.

**పెరవలి** రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని తహశీల్దారు డి.అచ్యుతకుమారి, సిఎస్‌డిటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతికాల శ్రీను, పిప్పర రవికుమార్, సర్పంచులు భావన మధు, కోట శ్రీను, నాగరాజు పాల్గొన్నారు.

**రాజమహేంద్రవరం** ధవళేశ్వరంలో కొత్త రేషన్ డిపోలను ఘనంగా ప్రారంభించారు. ధవళేశ్వరం టిడిపి అధ్యక్షుడు పండూరి అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, తహశీల్దారు బి.శ్రీనివాసరావు రేషన్ డిపోలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంబటి శ్రీను, పళ్ల రామస్వామి, ఎల్లపు పాండు రంగారావు, బొబ్బిలి రామకృష్ణ, దొడ్డి బాబ్జి, నాళ్ల రమేష్, కురశాల ప్రసాద్, నీలి కోటేశ్వరరావు, వర్రే చిన్ని, ధర్మరాజు, పిట్లా నాగేశ్వరరావు, ఎల్లపు వెంకటేశ్వరరావు, పంపన నాగశ్రీనివాస్, ముచి నానీ, యలమంచిలి సూర్య, ఇళ్ల రాంబాబు, కరణం రామారావు, కొమ్మిశెట్టి వీర్రాజు, యడ్ల మహేశ్, యడ్ల వెంకటేష్, అమీనా బేగం, దూది సాయి, పులపర్తి కిషోర్, కింతాడ శివ కుమార్, ఆళ్ల విఠల్, మహ్మద్, ఏలూరి కిషోర్, లోకేష్ పాల్గొన్నారు.

**గోకవరం** ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ లబ్ధిదారులకు రేషన్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రేషన్ ద్వారా అనేక అక్రమాలు జరిగాయని, వాటిని అరికట్టేందుకు ఎండియు వాహనాలు రద్దు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సాయి ప్రసాద్, ఎంఎస్ఒ ఎం.నాగ ఆంజనేయులు, ఎంఎస్ఒ సునీత పాల్గొన్నారు.

**కడియం** కడియపులంకలో రేషన్ షాపును స్థానిక తహశీల్దార్ సునీల్ కుమార్, ఎంఎస్ఒ ప్రభాకర్‌తో కలిసి తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాతంశెట్టి రాంజీ, పంతం గణపతి, బోడపాటి గోపి, మార్గాని ఏడుకొండలు, నూనె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

**సీతానగరం** బొబ్బిలిలంకలో ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ రేషన్ పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రీనివాస్, రేషన్ డీలర్ల నాయకులు సూరిబాబు, ముప్పిడి శేఖర్, డీలర్లు, ఎన్డీయే కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఉండ్రాజవరం** మండలంలో రేషన్ దుకాణాలు ఆదివారం పున ప్రారంభమయ్యాయి. తొలి రోజు రేషన్ డీలర్లు తమ దుకాణాలను పువ్వులతో అందంగా అలంకరించి, లబ్ధిదారులకు మిఠాయిలు, కూల్ డ్రింకులు పంపిణీ చేశారు.

**గోపాలపురం** రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువులు పేదలకు అందించాలని, అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు స్పష్టం చేశారు. గోపాలపురంలో ఆయన నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పలువురు నాయకులు, పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో రేషన్ సరుకులు ప్రారంభిస్తున్న మంత్రి దుర్గేష్

చాగల్లులో రేషన్ సరుకులు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వెంకటేశ్వరరావు

సీతానగరంలో రేషన్ సరుకులు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ బలరామకృష్ణ

గోపాలపురంలో రేషన్ సరుకులు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ మద్దిపాటి

ధవళేశ్వరంలో రేషన్ సరుకులు ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు

### కార్టూ'నిజం'




# వివక్ష లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

## ఎస్‌సి కమిషన్ చైర్మన్ కెఎస్.జవహర్

ప్రజాశక్తి -కొవ్వూరు



రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్‌గా మాజీ మంత్రి కెఎస్.జవహర్ సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఉపాధ్యాయునిగా ప్రస్థానం ప్రారంభించిన ఆయన టీచర్ యూనియన్ నాయకుడిగా సుదీర్ఘకాలం పనిచేశారు 2014లో అనూహ్యంగా కొవ్వూరు అసెంబ్లీ స్థానం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించారు. అనతి కాలంలోనే ఎక్సైజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఐదేళ్ల పాటు దిగ్విజయంగా పని చేశారు. అనంతరం చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఆయన తిరువూరు వెళ్లారు. పార్టీ కోసం నిబద్ధతతో పని చేస్తూ నిరంతరం పార్టీ అభ్యున్నతి కోసం పనిచేశారు దీంతో ఆయనకి జిల్లా టిడిపి అధ్యక్ష పదవి వరించింది. టిడిపికి అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత పార్టీలో అత్యంత కీలకమైన జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం ద్వారా పార్టీలో సమున్నత స్థానం కల్పించారు. రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్‌గా ఆయన నియమితులయ్యారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించిన తరుణంలో ప్రజాశక్తితో ముఖాముఖి మాట్లాడారు. దళితుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తానని వెల్లడించారు

**అట్రాసిటీ హత్య కేసులపై ఏ విధమైన చర్యలు తీసుకుంటారు**

రాష్ట్రంలో వివక్ష లేని సమాజ నిర్మాణానికి కృషి చేస్తాను. రాష్ట్రంలో గడిచిన ఐదేళ్ల కాలంలో నమోదైన అట్రాసిటీ కేసులు, హత్య కేసులను వెలికి తీయడంతో పాటు వాటిలో ఇన్వాల్వ్ అయిన పోలీస్ అధికారులపె శాఖా పరమైన చర్యలతో పాటు కమిషన్ ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. శిరోమండలం కేసులో ఉదాసీనంగా వ్యవహరించిన సహకరించిన అధికారులపై చర్యలు తప్పవు. కేసులు హత్యలు, దళితుల భూములు కబ్జాలకు పాల్పడడం వంటి అంశాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి దళిత వర్గాలకు న్యాయం చేసే విధంగా పని చేస్తాను

**దళితుల ఆర్థిక మూలాలు బలపరచడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటారు**

దళితుల ఆర్థిక మూలాలను బలపరిచే విధంగా పని చేస్తాను. ప్రభుత్వ పథకాలలో ఎస్‌సిలకు తగిన అవకాశం కల్పించడంతోపాటు దళితులు ఆర్థిక స్వావలంబన, రాజకీయ స్థిరత్వం కోసం ప్రణాళికాబద్ధమైన సూచనలు సలహాలు అందిస్తా. రాజకీయాలకు అతీతంగా దళితుల ఆత్మగౌరాన్ని పెంచే విధంగా పని చేస్తాను.

**దళితుల పథకాల అమలుపై ఎలా స్పందిస్తారు**

దళితుల భూములు కొనుగోలు పథకం, ముందడుగు వంటి పథకాలు సక్రమంగా అమలు చేయడంపై దృష్టి పెడతాను. లిడ్‌కాప్‌ను సంస్థ బలోపేతం చేయడం ద్వారా ఆయా వర్గాలకు న్యాయం చేకూరే విధంగా పని చేస్తాను. రాష్ట్రంలో పారిశ్రామిక విధానంలో దళితుల పాత్ర ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను.

కెఎస్.జవహర్‌ను సత్కరిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

## జవహర్‌ను కలిసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

ప్రజాశక్తి-కొవ్వూరు

రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్న కెఎస్.జవహర్‌ను ఆదివారం గోపాలపురం ఎంఆర్‌పిఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జవహర్‌కు సాలువ కప్పి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలమూరు పండు, పాలమూరు సుబ్బారావు, కోరుకొల్లు చిన్ని, పూనపాము రాజేష్, పూనపాము రమేష్, మంగరాజు, దున్నా రాజ్‌పాల్, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు ఘోరాలు

### పని ప్రాంతంలో కార్మికుడు మృతి

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలో ములగపూడి పంచాయతీలోని విష్ణు మెటల్ గ్రానైట్ అండ్ సప్లయర్స్ క్వారీలో ఆదివారం బిల్డింగ్ చేస్తూ ఒక కార్మికుడు ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... అనంతపురం జిల్లాకు చెందిన వడ్డే ఉమామహేష్(37) విష్ణు మెటల్ గ్రానైట్ అండ్ సప్లయర్స్ క్వారీలో పని చేస్తున్నాడు. ఆదివారం డ్రిల్లింగ్ పనిచేస్తూ కాలుజారి కిందకు పడిపోయాడు. దీంతో అతనని కాకినాడ జిజిహెచ్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

### గుడిలో హుండీ చోరీ

ప్రజాశకి-కడియం

కడియం పెద్ద వినాయకుడి గుడిలో శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హుండీ బద్దలు కొట్టి దొంగతనానికి పాల్పడ్డారని ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఉదయం కడియం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎఎస్‌పి అర్జున్, కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు, ఎస్ఐ దుర్గాప్రసాద్, సురేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఎస్‌పి అర్జున్ మాట్లాడుతూ నేరాలు దొంగతనాలు నివారణకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అవి పని చేస్తున్నాయో, లేదో పరిశీలించుకోవాలని సూచించారు.

### కోడిపందేలపై దాడి : 10 మంది అరెస్ట్

ప్రజాశక్తి - కోరుకొండ

మండలంలోని నిడిగట్లలో కోడిపందేలపై కోరుకొండ పోలీసులు ఆదివారం దాడి చేసి 10 మందిని అరెస్ట్ చేసారు. ఎస్ఐ కె.నాగరాజు ఆధ్వర్యంలో సిబ్బందితో కోడిపందేలపై దాడి చేసి 10 మందిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.6 వేలు, రెండు కోళ్ళు, రెండు కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల మండలం అచ్చన్నపాలెం వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిపై వ్యాన్‌ను బైకు ఢీకొని ప్రకాశపాలెం గ్రామానికి చెందిన సికిలే వెంకటేశ్వరరావు (30) అక్కడికక్కడే మృతి చెందాడు. వెంకటేశ్వరరావుకు భార్య ఉషారాణి కుమారుడు ఉన్నారు. వెంకటేశ్వరరావు బైకుపై రాంగ్ రూట్లో నల్లజర్ల వైపు నుంచి అనంతపల్లి వైపు వెళుతుండగా వ్యాన్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈ సంఘటనలో వెంకటేశ్వరరావు ఎగిరి రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. నల్లజర్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### గోదావరిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

ప్రజాశక్తి -కొవ్వూరు

పట్టణంలో లాంచీల రేవు సమీపంలో గోదావరి నదిలో ఆదివారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పట్టణ సిఐ పి.విశ్వం సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మతుడు వయసు సుమారు 40 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందని భావిస్తున్నారు. మతుడి వద్ద ఏ విధమైన ఆధారాలు లభ్యం కాలేదని సిఐ తెలిపారు. మతదేహాన్ని వెలికి తీసి కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ కి తరలించినట్లు ఆయన తెలిపారు. వివరాల కోసం 9440796622 నెంబర్‌కి కాల్ చేయాలనే ఆయన సూచించారు.

### ఇంటింటికీ రేషన్ పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

ప్రజాశక్తి - కొత్తపేట

గత వైసిపి పాలనలో ఇంటింటికీ రేషన్ పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి ఆరోపించారు. ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత వైసిపి ప్రభుత్వం ఇంటింటికీ నిత్యావసర వస్తువులు అంటూ రేషన్ వాహనాలను ఏర్పాటుచేసిందన్నారు. రేషన్ కోసం గంటల తరబడి రేషనుదారులను వీధుల్లో క్యూల్లో నిలబెట్టిందని బాబ్జి విమర్శించారు. బియ్యం కోసం ఉపాధి పనులు మానుకొని సామాన్యులకు వేచి చూసే పరిస్థితి తీసుకు వచ్చారని అన్నారు. రేషన్ దుకాణాలు అందుబాటులో ఉన్నా, వాటిని డమ్మీ చేసి రేషన్ వాహనాల పేరిట ప్రజాదనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. గత వైసిపి పాలనలో దాదాపు రూ.1200 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. దీన్ని గ్రహించిన ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఈ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడానికే రేషన్ వాహనాలను తీసివేసి నేరుగా డీలర్లు బియ్యం తదితర వస్తువులు ప్రజలకు అందించే ఏర్పాటు చేసిందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత మెరుగుపరిచి, ఇంకా మెరుగైన బియ్యాన్ని అందించి రేషన్ దారులు అవసరాలను ఈ ప్రభుత్వం త్వరలో తీర్చనుందని బాబ్జి అన్నారు.

### 26వ రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం

తమ సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 26వ రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో ఇంజనీరింగ్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు మాట్లాడుతూ 26 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బాసిన భద్రరావు, కోణాల వెంకటరమణ, వాకాడ భాస్కరరావు, ఒ. సోనియా తదితరులు పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని గాడిమొగ పంచాయతీ చినవలసల గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులు మల్లాడి రాంబాబు, భవాని కుటుంబానికి ముమ్మిడివరం ఎఎంసి మాజీ ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ అండగా నిలబడ్డారు. ఆదివారం బాధితులకు ఆర్థిక సాయంతోపాటు, బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు తాత్కాలికంగా రేకు షెడ్డు నిర్మించుకోవడానికి మెటీరియల్ అందిస్తానన్నారు.

# బాలకార్మిక రహిత జిల్లాగా చేసేందుకు చర్యలు

ముఖాముఖి

## కార్మిక శాఖ జిల్లా ఇన్‌ఛార్జి అధికారి, సహాయ కార్మిక కమిషనర్ బిఎస్ఎం.వలీ



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

తూర్పు గోదావరి జిల్లాను 'బాల కార్మిక రహిత' జిల్లాగా చేసేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని కార్మిక శాఖ జిల్లా ఇన్‌ఛార్జి అధికారి, సహాయ కార్మిక కమిషనర్ బిఎస్ఎం.వల్లీ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో సంఘటిత, అసంఘటిత రంగాలలో లక్షలాది మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు. కార్మిక శాఖ ద్వారా అందించే సేవలను తెలియజేసేందుకు ఆ శాఖ ఉన్నతాధికారి 'ప్రజాశక్తి' పలకరించింది. ఆయన మాటల్లోనే...

**బాల కార్మిక రహిత జిల్లాగా చేసేందుకు చర్యలు**

బాల కార్మిక రహిత జిల్లాగా చేయుటకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నాము. కలెక్టర్ అధ్యక్షతన జిల్లా టాస్క్ కమిటీ ఆధ్వర్యంలో బాల కార్మికులను గుర్తించుటకు నిర్వహించుచున్న ప్రత్యేక తనిఖీలలో బాల కార్మికులను గుర్తించి యజమానులపై 17 కేసులు నమోదు చేశాము. అదేవిధంగా కనీస వేతనాల చట్టం, 1948 కింద బాల కార్మికులకు రావలసిన రూ.96,118 సొమ్మును యజమానులు నుంచి ఇప్పించటం జరిగినది. కార్మిక శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బచన్ బచావో ఆందోళన్ పేరుతో ఈ నెల 1 నుంచి 30 వరకు బాలకార్మికుల నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాము.

**యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు**

జిల్లాలో వాణిజ్య సంస్థల యజమానులు, షాపుల నిర్వహకులు బాల కార్మికులను పెట్టుకుని పని చేయించు కోరాదు, బాల కార్మికులను పెట్టుకుని పని చేయించినట్లు నిర్ధారణ అయితే బాల మరియు కౌమార కార్మికుల (నిర్మూలన మరియు క్రమబద్ధీకరణ) చట్టం, 1986 కింద శిక్షార్హులు. అదే విధంగా బాల కార్మికులను పెట్టుకుని పని చేస్తున్నట్లు తెలిస్తే, సదరు వివరాలను స్థానిక కార్మిక శాఖ అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**వివిధ కార్మిక చట్టాల కింద రిజిస్ట్రేషన్/ లైసెన్స్**

తూర్పు గోదావరి జిల్లాలోని షాపులు మరియు వాణిజ్య సంస్థల యజమానులు కార్మిక చట్టాల కింద తీసుకొనవలసిన అన్ని రిజిస్ట్రేషన్లు/ లైసెన్సులు ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ చట్టం, 2015 క్రింద ఒక పత్రంలో తీసుకొనవచ్చును. యజమాని తన షాపునకు సంబంధించి రిజిస్ట్రేషన్/ లైసెన్సు కొరకు ఈ దిగువన తెలిపిన పత్రాలను తీసుకుని దగ్గరలో గల మీ-సేవ కేంద్రానికి వెళ్లి నమోదు చేయించుకోవాలి.

**రిజిస్ట్రేషన్ లైసెన్స్‌కు కావల్సిన ధృవీకరణ పత్రాలు**

షాప్/సంస్థ యజమాని యొక్క ఫోటో మరియు సంతకం(తప్పనిసరి), అదే విధంగా యజమాని యొక్క ఆధార్ కార్డు కాపీ అందజేయాలి. షాప్/ సంస్థ అడ్రెస్స్ తెలిపి ట్రేడ్ లైసెన్స్ /ఇతర లైసెన్స్/నేమ్ బోర్డు/కరెంట్ బిల్ (తప్పనిసరి), యజమానిచే ఆథరైజేషన్ లెటర్/స్వీయ ఆథరైజేషన్ బెటరీ(తప్పనిసరి). అదే విధంగా, అందుబాటులో ఉంటే పాన్ నెంబర్, జిఎస్‌టి సంఖ్య తెలపవలెను.

**సుమారు 85 శాతం వరకూ ఈ-శ్రమ్ పథకం కింద నమోదు**

అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ శ్రమ్ పోర్టల్‌ను ప్రవేశ పెట్టింది. 16-59 సంవత్సరాల మధ్య వయస్సు కల్గి, ఇఎస్ఐ, పిఎఫ్ సభ్యత్వం లేని అసంఘటిత కార్మికులు, ఈ పథకం కింద నమోదు కొరకు అర్హులు. అర్హులైన అసంఘటిత కార్మికులు అందరూ తమ ఆధార్ కార్డు నకలు, బ్యాంకు అకౌంట్ నెంబరు మరియు సెల్ ఫోన్ నెంబరు వివరాలతో సమీపంలోని గ్రామ / వార్డు సచివాలయాలు, సిఎస్‌సి సెంటర్ లేదా ఈ శ్రమ్ అధికారిక పోర్టల్‌లో ఉచితంగా సెల్ఫ్ రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశం ఉంది. ఎవ్వరైనా నగదు డిమాండ్ చేస్తే కార్మిక శాఖకు ఫిర్యాదు చేయవచ్చు. జిల్లాలో 3,20,279 మంది అసంఘటిం కార్మికులు నమోదు చేసుకున్నారు.

**అసంఘటిత కార్మికులకు ఎక్స్-గ్రేషియా**

ఈ-శ్రమ్ పథకంలో నమోదైన కార్మికులు ప్రమాదవశాత్తు మరణించినా, శాశ్వత అంగవైకల్యం పొందినా వారికి ప్రభుత్వం రూ.2 లక్షలు ఆర్థిక సాయం అందిస్తుంది. పాక్షిక అంగవైకల్యం పొందినట్లయితే రూ.1 లక్ష సాయం అందిస్తుంది. డెలివరీ రంగంలో పనిచేసే ఉద్యోగులు / కార్మికులు ఉచితంగా పేరు నమోదు చేసుకుని కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసే గుర్తింపు కార్డు పొందడం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందవచ్చు. ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

### రహదారుల అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి - మామిడికుదురు

రహదారుల అభివృద్ధి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. పాశర్లపూడి నుంచి వయా చింతల మెరక మీదుగా పాశర్లపూడి లంక వరకు రూ 2.15 కోట్ల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డుకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆయన ఆదివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత రోడ్ల ఆధునికరణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కుసుమ వనజ కుమారి, పాశర్లపూడి సర్పంచ్ కొనుకు ప్రేమజ్యోతి, పాశర్లపూడి లంక సర్పంచ్ తెలగారెడ్డి సూర్యప్రకాశరావు, నగరం ఎఎంసి ఛైర్మన్ పెనుమాల లక్ష్మి, కూటమి నాయకులు మొల్లేటి శ్రీనివాస్, బోనం బాబు, జాలెం శ్రీనివాస రాజా,తుండూరి బుజ్జి, మాజీ సర్పంచ్ కొనుకు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### పలివెలలో పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి - కొత్తపేట

మండలంలోని పలివెల గ్రామంలో ప్రభుత్వం రాయితీపై పాడి రైతులకు అందించే పశువుల దాణా పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్ఎ ండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందన్నారు.పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కూడా పాడి పరిశ్రమపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. రైతులకు తోడుగా ఉండేందుకు గోకులాలు నిర్మాణం చేపట్టి రైతులకు మేలు చేశామన్నారు. పాడి రైతులకు లాభిసాటి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్ని విధాలా సహకారం అందించేందుకు కృషి చేస్తామని ఎంఎల్ఎ తెలిపారు.



సభలో మాట్లాడుతున్న ఎసిపి మోకా సత్తిబాబు

### అంబేద్కర్ జీవితం ఆదర్శనీయం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రతి ఒక్కరూ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఎసిపి) మోకా సత్తిబాబు పేర్కొన్నారు. మండలంలోని ఠానేలంక పంచాయతీ పరిధిలోని పెదపేట గ్రామంలో ఆదివారం అంబేద్కర్ 134వ జయంత్యోత్సవంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన జ్ఞాన మందిరాన్ని సత్తిబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా వాకపల్లి వెంకట రత్నం అధ్యక్షతన జరిగిన సభలో సత్తిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ నిరంతరం జ్ఞానం కోసం పరితపించి, జ్ఞానానికి చిహ్నం( సింబల్ ఆఫ్ నాలెడ్జ్)గా నిలిచారన్నారు. అంతటి మహానీయున్ని నిత్యం స్మరించే విధంగా నిర్వాహకులు జ్ఞాన మందిరం ఏర్పాటు చేయడం అభినందనియమన్నారు. జ్ఞాన మందిరంలోని(లైబ్రరీ)కి అవసరమైన పుస్తకాల కొనుగోలుకు తన సహకారం ఉంటుందన్నారు. జ్ఞాన పఠనంతో యువత చదువుపై దష్టి సారించి, శాస్త్రీయ జీవన విధానంలో ముందుకు సాగాలని సూచించారు. మరో అతిథి నగర పంచాయతీ ఛైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సమసమాజా స్థాపనకు విద్య ఆవశ్యకమన్నారు. ఈ కార్యక్రమంలో చెల్లి అశోక్, కొంకి అంబేద్కర్, నక్కా వెంకట రమణ, ఇసుకపట్ల నాగేంద్ర, గిడ్డి బాలకృష్ణ, పులిదిండి వెంకట దుర్గా ప్రసాద్, జనిపల్లి దుర్గా ప్రసాద్, రామచంద్రరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### నిరాశ్రయులైన చిన్నారులపై సమగ్ర సర్వే

ప్రజాశక్తి - రాజోలు

మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిరాశ్రయులు, తల్లిదండ్రులు లేని చిన్నారులపై సమగ్ర సర్వే నిర్వహించి వారికి ఆధార్ గుర్తింపు కార్డులు ఇప్పించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు సాథీ సర్వే చేపడుతున్నారు. అందులో భాగంగా గత మూడు రోజులుగా రాజోలు మండలంలో పలు గ్రామాల్లో సర్వే ఫర్ ఆధార్ అండ్ యాక్సెస్ టూ ట్రాకింగ్ హోలిస్టిక్ ఇంక్లూషన్ ప్రోగ్రామ్ చేపడుతున్నారు.ఉపాధి రీత్యా గుంటూరు జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం నుంచి వచ్చిన వారి వివరాలు సేకరించి పిల్లలకు ఆధార్ కార్డులు లేనట్లు గుర్తించామని సర్వే సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్ జి.రజిత, పారా లీగల్ వాలంటీర్లు ఎస్.మహాలక్ష్మి, కె.సురేంద్ర కుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీకాంత్

### హామీలు అమలుచేయని కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గత సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సక్రమంగా అమలు చేయకుండా పేదలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ అన్నారు. గొల్లవిల్లి భీమేశ్వర ఆడిటోరియంలో ఆదివారం వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి అధ్యక్షతన పార్టీ సమావేశాన్ని నిర్వహించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్నా ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. నేక విధాలుగా ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం వైఖరిని దుయ్యబెట్టేందుకు వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్ పిలుపుమేరకు జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమం చేపట్టనున్నామన్నారు. వెన్నుపోటు దినం కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు చాటి చెప్పి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ శ్రీకాంత్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు వంగా గిరిజ కుమారి, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, సర్పంచ్ జొన్నాడ శ్రీ దుర్గ,వైసిపి యువజన,ఎస్ సి,బిసి విభాగాల మండల అధ్యక్షులు ఓగూరి విజయ్ కుమార్, పోతుమూడి కొండ బాబు,యనమదల పల్లంరాజు, డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ మాజీ సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కాపు, కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చీకట్ల కిషోర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వైసిపి నాయకుడు కృష్ణను పరామర్శించిన శ్రీకాంత్

అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న భీమనపల్లి కి చెందిన వైసిపి నాయకుడు మానే కష్ణను రం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ పరామర్శించారు. అనారోగ్య పరిస్థితులను కష్ణను డాక్టర్ శ్రీకాంత్ అడిగి తెలుసుకుని వైద్య సలహాలు ఇచ్చి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో వైసిపి నాయకులు మోటూరి సత్యం కాపు, మానే శ్రీను తదితరులు ఉన్నారు.

### రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వరరావుకు సత్కారం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు ను ఆదివారం సత్కరించారు. వెంకటేశ్వరరావును భీమనపల్లికి చెందిన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం ఆధ్వర్యంలో దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి శీలం భాస్కరరావు, మాజీ ఎం పిటిసి సభ్యుడు పెయ్యాల తిరుమలరావు, గుత్తుల రమణ, చీకట్ల సత్తిబాబు, పచ్చిమాల ఏడుకొండలు, పోతుల నాగరాజు, ముత్తాబత్తుల రాంబాబు, పోతుమూడి సురేష్, కొప్పిశెట్టి రామకృష్ణ, కందికట్ల రాంబాబు తదితరులు ఉన్నారు.

### శ్రీనివాస్ చౌదరి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఆలమూరు

జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పెదపళ్ల కు చెందిన గారపాటి శ్రీనివాస్ చౌదరి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలో జరిగిన సమావేశంలో ఆయన బాధ్యతలు తీసుకున్నారు. గారపాటి ప్రస్తుతం చింతలూరు సాగునీటి సంఘ అధ్యక్షునిగా రైతుల సేవలో పనిచేస్తున్నారు. ఈయన చేస్తున్న పలు కార్యక్రమాలను గుర్తించి ఎన్‌హెచ్‌ఆర్‌సిలో కీలక పదవి ఇవ్వాలని నిర్ణయించి ఈ మేరకు ఆయనకు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించారు. ఎన్‌హెచ్‌ఆర్‌సి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన గారపాటిని పలువురు నేతలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ ఆర్ సి ప్రతినిధులు పోలిశెట్టి బాల వెంకట కోటేశ్వరరావు, పిడుగు బాబురావు, అబ్దుల్ గఫర్ షేక్, దొంకెన అనూష, తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కపోతతో ప్రజల అవస్థ

నిర్మానుష్యంగా ద్రాక్షారామ యానాం మెయిన్ రోడ్డు

ప్రజాశక్తి - రామచంద్ర పురం

మే నెలలో విపరీతమైన ఎండలు కాస్తాయని భావించినప్పటికీ ఈ ఏడాది భిన్న వాతావరణ పరిస్థితి నెలకొని ప్రజలను, రైతులను అయోమయాన్ని గురిచేశాయి. గతవారం 38 నుంచి 40 డిగ్రీల వరకు నమోదైన ఉష్ణోగ్రత అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలకు ఒకేసారి వాతావరణం చల్లబడింది. వాతావరణం చల్లబడటంతో ప్రజలు కాస్త ఉపశమనం పొందారు. అదే సమయంలో దాల్వా పండించిన రైతులు పంటలు తడిసిపోవడం, ధాన్యం ఎగుమతులు చేసుకోకుండా ఇబ్బందులకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ఆదివారం మళ్లీ వాతావరణం వేడెక్కింది. ఉదయం నుండి వడగాలుప్పులతో పాటు ఉష్ణోగ్రతలు 38 డిగ్రీలు నమోదయ్యాయి. దీంతో మెయిన్ రోడ్లన్నీ మధ్యాహ్న సమయానికి నిర్మానుష్యంగా తయారయ్యాయి. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వడగలుపులు వేయడంతో పాటు ఉక్కబోత మొదలైంది. దీంతో భిన్న వాతావరణ పరిస్థితులు జనం తట్టుకోలేక అల్లాడిపోయారు. మరోవైపు మేఘాలు అలుముకోవడం వల్ల మరింత ఉక్కపోతతో సామాన్యులు గురయ్యారు. దీనికి తోడు పలుమార్లు విద్యుత్ కోతల గురవడంతో జనం విలవిలాడారు. వేసవిలో వర్షాలు గురించి ప్రస్తుతం రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించేయని వాతావరణ శాఖ ప్రకటించినప్పటికీ వాతావరణం మరింత వేడిగా తయారైంది. మే నెలలో ఉష్ణోగ్రతలు వడగలుపులు తక్కువ అనిపించినప్పటికీ ఆదివారం వడగాల్పులు వేయడంతో వేసవికాలానికి, వర్షాకాలానికి మధ్య ఏం జరుగుతుందో అనేది అర్థం కాక సామాన్యులు, రైతులు తలలు కొట్టుకుంటున్నారు.

హైదరాబాదులో వేదికపై మాట్లాడుతున్న కవి గౌరీ మల్లిక్

### ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని ప్రముఖ కవి కామవరపు మల్లికార్జునరావు (గౌరీ మల్లిక్) వ్యాఖ్యానించారు. ఆదివారం హైదరాబాదులోని కూకట్పల్లిలో భారత వికాస పరిషత్, జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో చారిత్రక నవలా చక్రవర్తి ఆచార్య ముదిగొండ శివప్రసాద్ రచించిన సిందూరం గ్రంథావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని చింతలూరు కు చెందిన ప్రముఖ కవిగా పేరుపొందిన గౌరీ మల్లిక్ అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ ప్రవచనకర్త గొట్టిపాటి సత్యవాణి, తదితర ప్రముఖ కవి సమ్మేళనంతో జరిగిన సిందూరం కవితా గోష్టిలో గౌరీ మల్లిక్ తన పద్య కవితలు వినిపించారు. అనంతరంగౌరీ మల్లిక్‌ను సత్కరించారు. ఇటువంటి దేశభక్తి కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఆనందం వ్యక్తం చేస్తూ విలేకరులకు విషయాన్ని వెల్లడించారు.



పాఠశాలకు బ్యాటరీ బహూకరిస్తున్న పూర్వ విద్యార్థులు

### పాఠశాలకు ఇన్వర్టర్ బహూకరణ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం మండలం పాలగుమ్మి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-2005లో పదవ తరగతి చదివిన విద్యార్థులు పాఠశాలకు ఇన్వర్టర్, బ్యాటరీ ఆదివారం బహూకరించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుంట్రు వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

### బాధితునికి మంత్రి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కె.గంగవరం

అనారోగ్యంతో బాధపడుతున్న ఒక వ్యక్తికి మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేల సాయం ఆదివారం అందజేశారు .కె. గంగవరం మండలం కుందూరు సావరం గ్రామానికి చెందిన అనుసూరి వీర్రాజు పక్షవాతానాకి గురై మంచానికి పరిమితమయ్యాడు. రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభించేందుకు వెళ్లిన మంత్రి సుభాష్ కు స్థానిక నాయకులు వీర్రాజు ఆరోగ్య పరిస్థితిని వివరించారు. స్పందించిన మంత్రి సుభాష్ వీర్రాజు భార్య జానకమ్మకు రూ.10 వేల సాయం అందించారు. ఆరోగ్య పరిరక్షణ కోసం తగు జాగ్రత్తలు తీసుకొని, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యంతో త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. తన సమస్య పట్ల స్పందించి సాయంఅందించిన మంత్రి సుభాష్‌కు, కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

### నేటి నుంచి ఇంటర్ తరగతులు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వేసవి సెలవుల అనం తరం ప్రభుత్వ జూనియర్ కళాశాలల తరగతులు సోమవారం నుంచి ప్రారంభం కానున్నట్లు ముమ్మిడివరం డాక్టర్ ఎంజిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.లక్ష్మి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జూన్ 2 నుంచి మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. విద్యార్థులంతా తరగతులకు హాజరు కావాలని ఆమె కోరారు.

## ప్రొటోకాల్‌పై పాటించకపోవడంపై సర్పంచ్ ఆగ్రహం

రేషన్ షాపు నెంబర్52ను ప్రారంభిస్తున్న వెంకటాయపాలెం సర్పంచ్ సతీష్ కుమారి

ప్రజాశక్తి - రామచంద్రపురం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రోటోకాల్ పాటించడం లేదని వెంకటాయపాలెం సర్పంచ్ ఎల్లమెల్లి సతీష్ కుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఆదివారం కొత్తగా ఏర్పాటు అయిన రేషన్ షాపులు ప్రారంభించేందుకు గ్రామ సర్పంచ్ అయినా తనకు తెలపకుండా ప్రోటోకాల్ పాటించ లేదని దీనిపై కలెక్టర్ ఫిర్యాదు చేయనున్నామని ఆమె 'ప్రజాశక్తి'కి వివరించారు. వెంకటాయపాలెం గ్రామంలోని షాప్ నెంబర్ 52, అదేవిధంగా షాప్ నెంబర్ 51 రేషన్ దుకాణాలు రెండు ఉన్నాయి. ఉదయం గ్రామంలో 52 రేషన్ షాప్ నెంబర్ ప్రారంభానికి గ్రామ సర్పంచ్‌ను పిలిచారని ఆమె వివరించారు. అయితే 51వ రేషన్ షాపును స్థానిక కూటమి కార్యకర్తలు సర్పంచ్‌ను పిలవకుండా ప్రారంభించారని, దీనిని తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్లానని ఆమె వివరించారు. దీంతో తిరిగి షాపులను మళ్లీ రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా నెంబర్ 51, నెంబర్ 52 రేషన్ షాపులను మళ్లీ ప్రారంభించారని అన్నారు. మంత్రి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రథమ పౌరురాలు అయిన తనను పిలవకుండా కార్యక్రమం పూర్తి చేశారని ఆమె విలేకరులకు తెలిపారు. దీనిపై సోమవారం కలెక్టర్‌కు ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో ఫిర్యాదు చేయనున్నామని ఆమె తెలిపారు. గ్రామ సర్పంచ్ కనీసం ప్రోటోకాల్ ప్రకారం పిలవాలని పార్టీ నాయకులకు అధికారులకు తెలియకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలోనూ పలుమార్లు ప్రోటోకాల్ పాటించడం లేదని ఆమె వివరించారు.

### వెంకటాయపాలెంలో రెండుసార్లు రేషన్ షాపులు ప్రారంభం

వెంకటాయపాలెంలో రెండవసారి రేషన్ షాపును ప్రారంభిస్తున్న మంత్రి సుభాష్

### నేడు యథావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్లో గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఈ నెల 2న సోమ వారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహిస్తామని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు 1100 కాల్ సెంటర్ ద్వారా తమ ఫిర్యాదుల పరిష్కార స్థితిని తెలుసుకోవచ్చునన్నారు. సందేహా లు ఉన్నట్లయితే అడగ వచ్చునన్నారు. కొత్త ఫిర్యాదులు కూడా నమోదు చేయవచ్చునన్నారు. అర్జీదారుల వద్ద నుంచి వినతులను స్వీకరించి వారి సమస్యలను ప్రజా సమ స్యల పరిష్కార వేదికలో నమోదు చేస్తూ వారి సమస్యలకు పరిష్కారం తెలియ జేస్తారన్నారు. ప్రజల సౌకర్యార్థం ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక మూడు రెవెన్యూ డివిజన్లు 22 మండల కేంద్రాలు, 4 మున్సిపల్ కార్యాలయాలలో ఈ కార్యక్ర మం నిర్వహిస్తారన్నారు. అర్జీదారులు ఈ అవ కాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
**A.S.S.R. No. 5385/2024**
*Between:*
సిద్ధాంతపు విజయకుమార్ -అప్పిలెంట్
మరియు
సిద్ధాంతపు బేబి మరియు వగైరాలు
-రెస్పాండెంట్స్
**R-3:** సిద్ధాంతపు ప్రశాంతి, D/o. (లేటు) జార్జి, వయస్సు 25 సం॥లు, R/o. డోర్ నెం. 5-272, ఎస్.సి.పేట, జయంతి నగర్, సర్పవరం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా.
పై నెంబరు అప్పీలు కేసులో 3వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టర్ పోస్టు వారి ద్వారాను నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 02-7-2025వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై అప్పీలు కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
**దుగ్గన రాజబాబు,** అడ్వకేట్
కాకినాడ, సెల్: 9397605394

మహారాజశ్రీ నర్సీపట్నం సివిలు జడ్జి వారి కోర్టులోసివిల్ జడ్జి (సీనియర్ డివిజన్):
**H.M.O.P.NO: 98/2024**
**మధ్య:**
1. ప్రగడ తనూజ ...పిటిషనర్
**మరియు:**
1. ప్రగడ నాగ లింగేశ్వరరావు (బుజ్జి). ...రెస్పాండెంటు
**టు,**
ప్రగడ నాగ లింగేశ్వరరావు @ బుజ్జి S/o గోవింద రాజులు, C/o జొన్నా మధు, (R.T.C. డ్రైవర్,), హిందూ, వయస్సు 40 సంవత్సరాలు, D.NO: 4-2-1/1 పోలీస్ క్వార్టర్స్ లైన్ ఎయిర్‌టెల్ కార్యాలయం ఎదురుగా, 1వ అంతస్తు, అన్నపూర్ణ ఆసుపత్రి, తుని, తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, ఆధార్ నెం: 3714 1049 1201. పిన్ 533401
**నోటీసు**
యిందలి పిటిషనరు విడాకులు కోరుచూ పై కోర్టులో H.M.O.P.NO:98/ 2024గా పిటిషను ధాఖలు చేసినందున, రెస్పాండెంటు యెన్నిసార్లు పిటిషను నోటీసు పంపిననను తీసుకోనందున శ్రీ కోర్టు వారు పేపర్ పబ్లికేషను ద్వారా నోటీసు పంపమని ఆదేశించినందున ఈ పేపర్ ద్వారా మీకు నోటీసు పంపడమయినది సదరు విషయములో మీకు ఎట్టి ఆక్షేపణలు యున్నాను **తేది.19-06-2025 ఉదయము 10-30 గంటలకు** పై కోర్టు వారి యెదుట స్వయముగా కాని అడ్వకేటు ద్వారా కాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలియపర్చవలేను లేనిచో సధరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయూదురు అని ఈ నోటీసు మూలంగా తెలియపర్చుడమైనీది.
**గొలుసు శంకర రావు**
**వాది తరుపున న్యాయవాది**
నర్సీపట్నం సెల్ నెం : **9440403999.**
తేది.02-06-2025